RNI TITLE CODE: 16425 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక - 12 పేజీలు - 05 వెల - 04/- ఆదివారం 6 అక్టోబర్ 2024

# తిరుమలకు పూర్వ వైభవం

**విఐపిల కోసం అనవసర హడావిడి చేయరాదు**

**ఆధ్యాత్మికత ఉట్టిపడేలా పరిసరాలు ఉండాలి**

**తిరుమల పవిత్రత పెంచి..నమ్మకం కలిగించాలి**

**ప్రశాంతతకు భంగం వాటిల్లకుండా చూసుకోవాలి**

**భవిష్యత్ నీటి అవసరాలకు తగ్గట్లుగా ప్రణాళికలు చేయాలి**

**కొండల్లో అటవీప్రాంత విస్తీరణం పెరిగేలా చేయండి**

**భక్తుల ఫిర్యాదులు, అభిప్రాయాలకు ప్రాధాన్యం ఇవ్వాలి**

**తిరుమల అధికారులతో సిఎం చంద్రబాబు సమీక్ష**



తిరుమల, ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 05:: తిరుమలలో వీఐపీ సంస్కతి తగ్గాలని సీఎం చంద్రబాబు టీటీడీని అదేశించారు. ప్రముఖులు వచ్చినప్పుడు హడావుడి కనిపించకూడదన్నారు. సింపుల్‌గా, ఆధ్యాత్మిక ఉట్టిపడే పరిసరాలు ఉండాలి తప్ప ఆర్భాటం, అనవసర వ్యయం వద్దని సూచించారు. తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా ప్రతి ఒక్కరూ పని చేయాలని చంద్రబాబు హితవు పలికారు. తిరమలలోని పద్మావతి అతిథి గృహంలో టీటీడీ అధికారులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, టీటీడీ ఈవో శ్యామల రావు, అడిషనల్ ఈవో వెంకయ్య చౌదరి సహా ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్షలో టీటీడీ అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పలు సూచనలు చేశారు

మిగతా 2లో



# సుప్రీం తీర్పు తరవాత కూడా రాజకీయాలా

## చంద్రబాబు తీరుపై మండిపడ్డ జగన్



అమరావతి,ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 05::సీఎం చంద్రబాబు వ్యవహార శైలిపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. సుప్రీంకోర్టు చెప్పిన తర్వాత కూడా చంద్రబాబులో ఏ మార్పు రాలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి లడ్డూ ప్రసాదంపై రాజకీయాలు చేస్తున్నారంటూ ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. సుప్రీంకోర్టు మొట్టికాయలు వేస్తూ తీర్పు ఇచ్చిన కూడా.. ఆ తీర్పును వక్రీకరిస్తారా? అని ప్రశ్నించారు. తప్పులను సుప్రీంకోర్టు ఎత్తి చూపుతూ మిమ్మల్ని నిలదీస్తే మాకు అక్షింతలు వేసిందని అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన సీరియస్ అయ్యారు. ఇక, శుక్రవారం 'ట్విట్టర్'లో టీడీపీ పార్టీ అధికారిక ఖాతాలో చేసిన పోస్ట్ లో తిరుపతి లడ్డూలో జంవుతుల కొవ్వు కలిసిందని చెప్పారని మాజీ సీఎం జగన్ తెలిపారు. తప్పు జరిగిందని తెలిసినా, దేవుడి పట్ల ఇంత దారుణంగా వ్యవహరించినా చంద్రబాబులో కనీస పశ్చాత్తాపం కనిపించడం లేదని విమర్శలు గుప్పించారు. చంద్రబాబు అబద్ధం మీద అబద్దాలను చెప్పుకుంటూ పోతున్నారని మండిపడ్డారు. ఇక, మనిషి అన్నాక కొద్దిగానైనా దేవుడంటే భయం, భక్తి ఉండాలని అన్నారు. ఇంత దారుణంగా సుప్రీంకోర్టు వ్యాఖ్యల్ని వక్రీకరణ చేయడం దారుణమని చెప్పుకొచ్చారు. గౌరవనీయులైన సుప్రీంకోర్టు న్యాయమూర్తులు అనిఇఃశినిపై తీవ్ర వ్యాఖ్యలు చేసినప్పటికీ.. లడ్డూ ప్రసాదం విషయాన్ని టీడీపీ ఇంకా రాజకీయం చేస్తూనే ఉందంటూ వైఎస్ జగన్ తీవ్రంగా ఆరోపించారు.

# హర్యానాలో కాంగ్రెస్ దే హవా కశ్మీర్ లో హంగ్

**జమ్మూ కశ్మీర్, హర్యానా రాష్ట్రాలఎన్నికల పోలింగ్ పూర్తి**

**జమ్మూ కశ్మీర్ కు మూడు విడతల్లో, హర్యానాకు ఒకే విడతలో పోలింగ్, ఆసక్తికరంగా ఎగ్జిట్ పోల్స్**

2లో



## విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై

# క్రిమినల్ కేసులు సరికాదు.!



ఆంధ్ర ప్రగతి న్యూఢిల్లీ అక్టోబర్ 05: ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టటం ఎంత మాత్రమూ సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. విమర్శనాత్మక వార్తలు రాసిన సదరు జర్నలిస్టును అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది. తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారించి.. 'ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను గౌరవిస్తారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి' అని సుప్రీంకోర్టు పేర్కొన్నది.జర్నలిస్టులు రాసిన కథనాలను ప్రభుత్వంపై విమర్శలుగా భావించి ఆయా జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టకూడదని సూచించింది. అలా చేస్తే అది భావప్రకటన స్వేచ్ఛకు విఘాతం కలిగించినట్లే అవుతుందని పేర్కొన్నది. అదేవిధంగా జర్నలిస్ట్ అభిషేఖ్ ఉపాధ్యాయ్‌ను అరెస్టు చేయకుండా సుప్రీంకోర్టు మధ్యంతర రక్షణ మంజూరు చేసింది.



# జగన్ లో అంతర్ మధనం ఆరంభమైందా.?

2లో

# రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేసిన టీటీడీ

**సీఎం చంద్రబాబు తిరుమల పర్యటన ముగిసిన వెంటనే.. టీటీడీ కీలక ఉత్తర్వులు రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేసిన టీటీడీ**

**ఈ మేరకు ఈఓ శ్యామలరావు తాజాగా ఉత్తర్వులు గత ఐదేళ్లుగా అమలవుతున్న రివర్స్ టెండరింగ్ విధానం**

తిరుమల, ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 05:: గత ఐదేళ్లుగా అమలవుతున్న రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేస్తూ టీటీడీ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఈఓ శ్యామలరావు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుమల పర్యటన ముగిసిన వెంటనే ఈ ఉత్తర్వులు వెలువడటం గమనార్హం.



ఇక వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సీఎం చంద్రబాబు సతీసమేతంగా తిరుమలకు వెళ్లి స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా టీటీడీ అధికారులతో పద్మావతి అతిథి గృహంలో శనివారం ఉదయం ఆయన సమీక్ష నిర్వహించారు. ఇందులో భాగంగా అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. తిరుమల పవిత్రతకు ఎట్టిపరిస్థితుల్లో భంగం వాటిల్లకూడదని ఆధికారులను ఆదేశించారు. తిరుమల పవిత్రతను కాపాడేలా ప్రతి ఒక్కరూ పనిచేయాలని సూచించారు. భక్తుల సూచనలు, సలహాల ఆధారంగా టీటీడీ సేవలు ఉండాలని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు అలాగే కొండపై గోవింద నామస్మరణ తప్ప మరొకటి వినిపించవద్దని, ప్రశాంతతకు ఎక్కడా భంగం కలగకూడదని తెలిపారు. తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలని అన్నారు. దేశ విదేశాల నుంచి వచ్చే వారిని గౌరవించాలని చెప్పారు.

ఆర్భాటం, అనవసర వ్యయం ఎక్కడా ఉండకూడదని సూచించారు. అదే సమయంలో లడ్డూ, అన్నప్రసాదాల నాణ్యతను మరింత మెరుగుపరచాలని అధికారులతో చెప్పారు. ఈ విషయంలో రాజీపడకూడదని ఆదేశించారు.

# ఉదయనిధిపై ఆరోపణల వ్యవహారం

# పవన్ కళ్యాణ్‌పై తమిళనాట ఫిర్యాదు



# ఉదయనిధిపై ఆరోపణల వ్యవహారం

# పవన్ కళ్యాణ్‌పై తమిళనాట ఫిర్యాదు




చెన్నై, ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 05:: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌పై మదురైలో కేసు నమోదు అయ్యింది. తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయానిధి స్టాలిన్‌ను ఉద్దేశించి పవన్ కళ్యాణ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు గాను మధురైలోని కమిషనరేట్‌లో వాంజినాథన్ అనే న్యాయవాది ఫిర్యాదు ఇచ్చాడు. సనతాన ధర్మంపై ఉదయానిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను పవన్ వక్రీకరించి మాట్లాడాడని ఫిర్యాదులో తెలిపాడు. వెంటనే అతడిపై చర్యలు తీసుకోవాలని పోలీసులను కోరాడు. తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయానిధి స్టాలిన్ సనాతన ధర్మంపై గత ఏడాది సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. సనాతన నిర్మూలన సభలో ముఖ్య అతిథిగా హాజరైన స్టాలిన్ మాట్లాడుతూ.. మనం డెంగ్యూను, దోమలను, మలేరియాను లేదా కరోనాను వ్యతిరేకించలేం. వాటిని నిర్మూలించాల్సిందే. అలాగే సనాతన ధర్మాన్ని కూడా నిర్మూలించాలని ఉదయనిధి చెప్పారు. సనాతన అంటే సంస్కృతం నుంచి వచ్చిందని, ఇది సాంఘిక న్యాయం, సమానత్వాలకు, మహిళా సాధికారతకు వ్యతిరేకమని ఉదయనిధి స్టాలిన్ స్పష్టం చేశారు. అయితే.. ఈ వ్యాఖ్యలకు కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇవ్వగా, బీజేపీ నాయకులు అప్పుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.అయితే ఇదే వ్యాఖ్యలపై తాజాగా పవన్ కళ్యాణ్ స్టాలిన్‌ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేయడంతో పాటు పరోక్షంగా స్టాలిన్‌కు వార్నింగ్ ఇచ్చారు. పవన్ మాట్లాడుతూ.. సనతన ధర్మాన్ని ఎవరూ తుడిచిపెట్టలేరని, సనాతన ధర్మాన్ని తుడిచిపెట్టాలనుకున్న వారే తుడిచిపెట్టుకు పోతారని పవన్ కళ్యాణ్ వారాహి డిక్లరేషన్ సభలో ప్రకటించారు. దీంతో ఈ వ్యాఖ్యలపై అటు తమిళనాడు డీఎంకే నేతలకు ఇటు జనసేన నేతలకు సోషల్ మీడియాలో వార్ జరుగుతుంది. మరోవైపు సనాతన ధర్మం గురించి పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలపై మీ స్పందన ఏమిటి..? అని మీడియా ప్రతినిధులు ఉదయనిధి స్టాలిన్‌ను ప్రశ్నించగా.. ఆయన ఏక వాక్యంలో ముక్తసరిగా 'ఏం జరుగుతుందో చూద్దాం' అని వ్యాఖ్యానించారు.

# మరో అస్త్రానికి సానబెడుతున్న భారత్...

## అత్యంత స్వల్ప శ్రేణి మిస్సైల్ పరీక్ష విజయవంతం

**అత్యంత స్వల్ప శ్రేణి మిస్సైల్ పరీక్ష విజయవంతం**

**గగనతల ముప్పులను సమర్థంగా ఎదుర్కొనేందుకు భారత్ కృషి**

**డీఆర్డీవో ఆధ్వర్యంలో వెరీ షార్ట్ రేంజ్ మిస్సైల్ పరీక్షలు**

**గురు, శుక్రవారాల్లో పోఖ్రాన్ క్షేత్రంలో పరీక్షలు**



ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 05:: గతంతో పోల్చితే ఇప్పుడు యుద్ధం జరిగే తీరుతెన్నుల్లో గణనీయమైన మార్పులు వచ్చాయి. అందుకు ఇజ్రాయెల్ గట్టి ఉదాహరణ. ఐరన్ డోమ్ టెక్నాలజీ సాయంతో శత్రు క్షిపణులను, రాకెట్లను గాల్లోనే పేల్చివేస్తూ ఇజ్రాయెల్ ప్రపంచదేశాలను ఆశ్చర్యపరుస్తోంది. భారత్ కూడా మెరుగైన గగనతల రక్షణ వ్యవస్థ ఉండాలని కోరుకుటోంది. వాయు మార్గాల్లో వచ్చే ముప్పును ఎదుర్కొనే దిశగా తన ప్రయత్నాలను ముమ్మరం చేసింది. దేశీయంగా అభివృద్ధి చేసిన సాంకేతిక పరిజ్ఞానంతో అనేక అస్త్రాలకు పదును పెడుతూ దూసుకెళుతోంది.
ఈ క్రమంలో తాజాగా ఓ అత్యంత స్వల్ప శ్రేణి మిస్సైల్ ను పరీక్షించింది. దీన్ని వెరీ షార్ట్ రేంజ్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ మిస్సైల్ (వీఎస్ హెచ్ఓఆర్ఏడీఎస్) గా పిలుస్తారు. డీఆర్డీవో ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పరీక్ష విజయవంతం కావడంతో భారత వర్గాల్లో సంతోషం నెలకొంది. ఇది అత్యంత ఆధునికమైన, నాలుగో తరం ఆయుధం అని కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది.
రాజస్థాన్ లోని పోఖ్రాన్ క్షేత్రంలో గురు, శుక్రవారాల్లో ఈ షార్ట్ రేంజ్ మిస్సైల్ ప్రయోగాలు చేపట్టారు. అత్యంత వేగంతో కదిలే లక్ష్యాల దిశగా ఈ మిస్సైళ్లను ప్రయోగించారు. డీఆర్డీవో శాస్త్రవేత్తలు నిర్దేశించిన అనేక అంశాల్లో ఈ షార్ట్ రేంజ్ మిస్సైల్ సంతృప్తికరమైన ఫలితాలను ఇచ్చింది.
కాగా, ఈ వీఎస్ హెచ్ఓఆర్ఏడీఎస్ మిస్సైల్ తక్కువ బరువు కలిగి, ఓ వ్యక్తి మోసుకెళ్లగలిగేలా ఉంటుంది. దీన్ని దేశీయంగానే అభివృద్ధి చేశారు. ఈ మిస్సైల్ తయారీలో డీఆర్డీవో, రీసెర్చ్ సెంటర్ ఇమారత్ (ఆర్సీఐ), డెవలప్ మెంట్ కమ్ ప్రొడక్షన్ పార్ట్ నర్ (డీసీపీపీ) సంస్థలు పాలుపంచుకున్నాయి.

## మహారాష్ట్ర పర్యటనలో ప్రధాని మోడీ - మాతా జగదంబ ఆలయంలో ప్రత్యేక పూజలు

ముంబై, ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 05::
ప్రస్తుతం మహారాష్ట్ర పర్యటనలో ఉన్న ప్రధాని నరేంద్ర మోదీ.. వాశిమ్ జిల్లాలోని మాతా జగదంబ ఆలయాన్ని సందర్శించారు. అక్కడ నవరాత్రులు పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేశ ప్రజలందరూ అమ్మవారి కృపకు పాత్రులు కావాలని కోరుతూ పూజ నిర్వహించారు. అనంతరం, గుడిలోని సంప్రదాయిక ఢోల్‌ను వాయించారు. స్థానిక సంస్కృతి సంప్రదాయాల్లో మోదీ ఉత్సాహంగా మమేకమవడం చూసిన స్థానికులు హర్షధ్వానాలు చేశారు. భక్తులందరూ జయజయధ్వానాలు చేస్తూ అయ్యమవారి నామస్మరణలో తరించారు. ఈ సందర్భంగా ప్రధాని నవరాత్రి వేడుక గొప్పదనాన్ని కీర్తించారు. కోట్ల మంది ప్రజలు ఈ పండుగ సందర్భంగా



అమ్మవారిని కొలిచి తరిస్తారని అన్నారు. కాగా, ఆలయ సందర్శన సందర్భంగా మోదీ వెంట మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిండే, ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ కూడా ఉన్నారు. మోదీతో కలిసి పూజలో పాల్గొన్నారు. అనంతరం మోదీ.. సంత్ సేవాలాల్ మహారాజ్, సంత్ రామారావ్ మహారాజ్ సమాధులను సందర్శించి నివాళులు అర్పించారు. ఈ పర్యటనలో భాగంగా ప్రధాని బంజార జనులు సంస్కృతి, కళారూపాలను ప్రదర్శించే బంజారా విరాసత్ మ్యూజియంను ప్రారంభించారు. వ్యవసాయ, పశు సంవర్ధక శాఖలకు సంబంధించి రూ.23,300 కోట్ల విలువైన పలు ప్రాజెక్టులను కూడా ప్రారంభించారు. ఈ విడతలో మొత్తం రూ.20 వేల కోట్ల నిధులను సుమారు 9.4 కోట్ల మంది రైతులకు మంజూరు చేసేందుకు ప్రభుత్వం గతంలో నిర్ణయించింది. దీంతో, ఈ పథకంలో రైతులకు మొత్తం రూ.3.45 లక్షల కోట్ల నిధులు బదిలీ చేసినట్టు అవుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

# జగన్ లో అంతర్ మధనం ఆరంభమైందా.?

ఆంధ్ర ప్రగతి తాడేపల్లిఅక్టోబర్ 05:
వైసీపీ అధినేత వైఎస్ జగన్ 2024లో తన పార్టీ దారుణ ఓటమి తర్వాత కొంత మేర ఆయనకు రియలైజేషన్ వచ్చినట్లుంది.
వైసీపీ అధినేత వైఎస్ జగన్ 2024లో తన పార్టీ దారుణ%% ఓటమి తర్వాత కొంత మేర ఆయనకు రియలైజేషన్ వచ్చినట్లుంది. ఆయన తన ఐదేళ్ల పాలనలో చేసిన తప్పులేమిటో ఒక్కొక్కటీ తెలుసుకుంటున్నారు. కేవలం సంక్షేమ పథకాలు ఓట్లు తెచ్చిపెట్టవని, బటన్ నొక్కితే ఈవీఎంలలో జనం బటన్ నొక్కరని జగన్ కు జ్ఞానోదయం అవుతున్నట్లు కనిపిస్తుంది. కేవలం తాడేపల్లి ప్యాలెస్ కే పరిమితం కావడం, నేతలను ప్రజలకు దూరం చేయడంతో పాటు వాలంటీర్ల వ్యవస్థతో తాను కొత్త వ్యవస్థను తీసుకు వచ్చానని భ్రమలో ఉన్నానని అర్థమయినట్లుంది. కేవలం నగదు ఇచ్చినంత మాత్రాన ప్రజలు సంతృప్తి చెందరని, వారికి అభివృద్ధి కూడా కావాలని వైఎస్ జగన్ కు క్రమంగా బోధపడినట్లుంది.

**అంతర్మధనం ఆరంభమైందా?**

ఇక పార్టీకి పట్టుకొమ్మలైన కార్యకర్తలను దూరం చేసుకోవడంపై కూడా ఆయన అంతర్మధనం చెందుతున్నారు. ప్రకాశం జిల్లాలో జరిగిన ఒక సభలో మాజీ మంత్రి పేర్ని నాని ఈ విషయాన్ని వెల్లడించారు. జగన్ జనాన్ని బాగు చేద్దామని,



కార్యకర్తలను మరచిన మాట వాస్తవమేనని అంగీకరించినట్లు ఆయన తెలపడం కూడా జగన్ ఆలోచనలో మార్పు వస్తున్నట్లు కనిపిస్తుంది. ఎందుకంటే మొన్నటి ఎన్నికల్లో వార్ వన్ సైడ్ జరగడానికి కార్యకర్తలు పట్టుదలగా పనిచేయకపోవడం కూడా ఒక కారణమని ఆయన భావిస్తున్నారు. 2019 ఎన్నికల్లో పోలింగ్ కేంద్రాల వద్ద తెగించి పోరాడిన వైసీపీ క్యాడర్మొన్నటి ఎన్నికల్లో మాత్రం పూర్తిగా చేతులెత్తేశారు.
చివరకు తన సొంత జిల్లా కడప నియోజకవర్గంతో పాటు తనకు పట్టున్న రాయలసీమ ప్రాంతంలోనూ దారుణ ఓటమికి కారణం ఇదేనన్న అభిప్రాయం ఆయనలో కలిగిందనే అంటున్నారు. తాను జనంలో లేకపోవడం ఒక కారణమయితే కార్యకర్తల మనోభావాలను పక్కన పెట్టడం, ఎన్నో త్యాగాలు చేయడంతో పాటు ఆర్థికంగా ఎంతో నష్టపోయారు. తమ సొంత ఖర్చులతో పార్టీకి 151 స్థానాలను సాధించిపెట్టిన కార్యకర్తలను కాదని, అది తన ఘనత అని జగన్ మురిసిపోయిన విషయాన్ని కూడా ఆయన గుర్తుకు చేసుకున్నట్లుంది. అధికారంలోకి రాగానే కార్యకర్తలను పట్టించుకోకపోవడం, వారు ఆర్థికంగా మరింత బలహీనం కావడంతో పార్టీ జెండాను కూడా మోయలేని పరిస్థితికి వచ్చారు.
మద్యం దుకాణాలను ప్రభుత్వ పరం చేయడంతో అవతలి వారి ఆర్థిక మూలాలను దెబ్బతీస్తున్నామని జగన్ అనుకున్నారు తప్పించి, తనకు అన్ని రకాలుగా తోడ్పడిన వారికి ఆదాయాన్ని దూరం చేస్తున్నానని జగన్ గ్రహించలేకపోయారు. ఎమ్మెల్యేలకు నిధులు కూడా ఇవ్వకపోవడంతో కార్యకర్తలకు వారు కూడా ఆర్థికంగా చేయూతను ఇవ్వలేకపోయారు. తామే నష్టపోయామన్న పరిస్థితుల్లో ఉన్న నాటి ఎమ్మెల్యేలు కార్యకర్తలకు ఏం పంచిపెడతారన్న ప్రశ్నకు ఇప్పుడు జగన్ కు సమాధానం దొరికినట్లయింది. అయితే జగన్ కు ఎందుకు క్యాడర్ అవసరమో ఇప్పుడు అర్థమయినట్లుంది. అయితే ఇప్పటికీ వైసీపీకి క్యాడర్ బలం తక్కువగా లేదు. దానిని ఈ నాలుగున్నరేళ్లలో మళ్లీ యాక్టివ్ చేయగలిగితే సక్సెస్ కు దారి జగన్ కు దగ్గరలోనే ఉంటుందన్న విశ్లేషణలు వినపడుతున్నాయి.

## హర్యానాలో కాంగ్రెస్ దే హవా కశ్మీర్ లో హంగ్

ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 05:: జమ్మూ కశ్మీర్, హర్యానా రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ నేటితో ముగిసింది. జమ్మూ కశ్మీర్ లో మూడు దశల్లో పోలింగ్ జర్గ్గా, హర్యానాలో నేడు ఒకే విడతలో పోలింగ్ జరిగింది. ఈ రెండు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు అక్టోబరు 8న వెల్లడించనున్నారు.
ఇక, పోలింగ్ పూర్తయిన నేపథ్యంలో, ఎగ్జిట్ పోల్స్ విడుదల. హర్యానాలో కాంగ్రెస్ పార్టీదే హవా అని, జమ్మూ కశ్మీర్ లో సంకీర్ణం వస్తుందని పీపుల్స్ పల్స్-సౌత్ ఫ సర్వే పేర్కొంది. హర్యానాలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ చేసే అవకాశం ఉందని పీపుల్స్ పల్స్ అభిప్రాయపడింది. జమ్మూ కశ్మీర్ లో ఏ ఒక్క పార్టీకి మెజారిటీ వచ్చే అవకాశాలు లేవని, ఉన్నవాటిలో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అతి పెద్ద పార్టీగా అవతరించే అవకాశం ఉందని పేర్కొంది. ఇంకా ఇతర మీడియా సంస్థలు కూడా తమ ఎగ్జిట్ పోల్స్ వెల్లడించాయి.

హర్యానా ఎగ్జిట్ పోల్స్.... (మొత్తం స్థానాలు 90)

1. పీపుల్స్ పల్స్
కాంగ్రెస్ 55
బీజేపీ 26
ఐఎన్ఎల్డీ 2-3
జేజేపీ 1

2. సట్టా బజార్ సర్వే
కాంగ్రెస్ 50
బీజేపీ 25

3. ఏబీపీ-సీ ఓటర్ సర్వే
బీజేపీ 78
కాంగ్రెస్ 8

4. న్యూస్ 18-ఐపీఎస్ఓఎస్ సర్వే
బీజేపీ 75
కాంగ్రెస్ 10

జమ్మూ కశ్మీర్ (మొత్తం సీట్లు 90)

1. పీపుల్స్ పల్స్
జేకేఎన్ సీ 33-35
బీజేపీ 23-27
కాంగ్రెస్ 13-15
జేకే పీడీపీ 7-11
ఏఐపీ 0-1
ఇతరులు 4-5

2. రిపబ్లిక్ మాట్రిజ్
బీజేపీ 25
కాంగ్రెస్ 12
ఎన్సీ 15
పీడీపీ 28
ఇతరులు 7

3. ఇండియా టుడే-సీ ఓటర్
ఎన్సీ కూటమి 11-15
బీజేపీ 27-31

# తిరుమలకు పూర్వ వైభవం



కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదని గట్టిగా చెప్పారు. ప్రశాతంతకు ఎక్కడా భంగం కలగకూడదన్న చంద్రబాబు.. ఏ విషయంలో కూడా రాజీ పడొద్దని ఆదేశించారు. ఈ మధ్య కాలంలో జరిగిన రాజకీయ హడావుడిని దృష్టిలో పెట్టుకొని చంద్రబాబు ఈ సూచన చేసినట్టు కనిపిస్తోంది. భవిష్యత్ నీటి అవసరాలకు తగ్గట్లు నీటి లభ్యత ఉండేలా చూసుకోవా లని తిరుమల తిరుపతి దేవస్థాన అధికారులను అప్రమత్తం చేశారు చంద్రబాబు. ముందస్తు ప్రణాళికు సిద్ధం చేయాలన్నారు. అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతంపైగా పెంచాలని అధికారులకు సూచించారు అటవీ సంరక్షణతోపాటు అడవుల విస్తరణ కోసం వచ్చే 5 ఏళ్లకు ప్రణాళికు రూపొందించాలని అన్నారు. బయోడైవర్సీటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీటీడీ సేవలపై భక్తుల నుంచి స్పందన తీసుకునే విధానంపై సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. వచ్చిన ప్రతి భక్తుడు తమ అనుభవాలపై అభిప్రాయాలు చెప్పే అవకాశం కల్పించాలన్నారు. భక్తుల సూచనలు, సలహాల ఆధారంగా సేవలపై టీటీడీ పనిచేయాలని అప్‌డేట్ చేస్తూ ఉండాలని సూచించారు. ఒక్క టీటీడీలోనే కాకుండా అన్ని దేవాలయాల్లో భక్తుల అభిప్రాయాలు తీసుకునే విధానం తీసుకురావాలని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డిని ఆదేశించారు. లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం నాణ్యత పెరిగిందని భక్తులు చెబుతున్నారన్న చంద్రబాబు...ఎల్లప్పుడూఇది కొనసాగాలని ఆదేశించారు. మరింత మెరుగుపడేలా చూడాలన్నారు. ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండేలా చూడాలన్నారు. అత్యుత్తమ పదార్థాలు మాత్రమే వాడాలని సూచించారు. టీటీడీ సిబ్బంది భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలన్న సీఎం... దేశ విదేశాల నుంచి వచ్చేవారు హ్యాపీగా వెళ్లేలా చూడాలన్నారు. దురుసు ప్రవర్తన అనేది ఎక్కడా ఉండకూడదని హెచ్చరించారు. భక్తులు సంతృప్తితో, అనుభూతితో కొండ నుంచి తిరిగి వెళ్లాలని హితవు పలికారు. తిరుమల పేరు తలిస్తే ఏడుకొండల వాడి వైభవం, ఆధ్యాత్మిక మాత్రమే చర్చకు రావాలన్నారు. స్విమ్స్ సేవలు కూడా మెరుగుపరచాలన్నారు.ఇదొక ప్రత్యేకమైన క్షేత్రమని... తిరుమల పవిత్రత కాపాడడం, ఆధ్యాత్మిక విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరిం చాలన్నారు. ఈ సమీక్ష అనంతరం తిరుమలలో వకుళమాత సెంట్రలైజ్డ్ కిచెన్ ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం అక్కడ కూడా అధికారులకు పలు సూచనలు చేశారు. అఖిలాండ కోటి బ్రహ్మండ నాయకుడు, తిరుమల వెంకటేశ్వర స్వామికి పూర్వ వైభవం తీసుకొస్తామని ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఎన్టీఆర్ హయాంలో తిరుమలలో అన్నదానం ప్రారంభమైందని గుర్తుచేశారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా నిత్యం మూడు లక్షల మందికి అన్నదానం చేస్తున్నామని వివరించారు. తిరుమల గిరుల్లో గోవింద నామాలే వినిపించాలని అధికారులకు స్పష్టం చేశారు. తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా పనిచేయాలని అధికారులకు కీలక సూచనలు చేశారు. తిరుమల కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదని స్పష్టం చేశారు. తిరుమల తిరుపతిలో ప్రశాతంతకు భంగం కలగకూడదు తేల్చి చెప్పారు. భక్తుల మనోభావాలకు సంబంధించి ఏ విషయంలోనూ రాజీ పడొద్దని కుండబద్దలు కొట్టారు. తిరుమలలో అందిస్తోన్న సేవలపై భక్తుల నుంచి స్పందన గురించి అధికారులను సీఎం చంద్రబాబు అడిగారు. తిరుమల వచ్చిన ప్రతి భక్తుడి అనుభవాల గురించి అభిప్రాయం చెప్పే అవకాశం కల్పించాలని సూచించారు. భక్తుల సలహాలు, సూచనలతో మరింత మెరుగ్గా సేవలు అందించొచ్చని పేర్కొన్నారు. ఒక్క తిరుమలలోనే కాక మిగతా ఆలయాల్లో కూడా భక్తుల అభిప్రాయం తీసుకునేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డికి సూచించారు. తిరుమల లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం నాణ్యత పెరిగిందని భక్తులు అంటున్నారు. ఇది ఇలానే కొనసాగాలి, సేవలు మరింత మెరుగుపడాలని సీఎం చంద్రబాబు అభిప్రాయ పడ్డారు. ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండేలా చూడాలని కోరారు. ఉత్తమ పదార్థాలు మాత్రమే వాడాలని స్పష్టం చేశారు. భవిష్యత్ అవసరాలకు తగినట్టు నీటి లభ్యత ఉండేలా చూసుకోవాలి. నీటి కోసం ముందస్తు ప్రణాళిక చాలా అవసరం. అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతంపైగా పెంచాలి. అటవీ సంరక్షణతో పాటు అడవుల విస్తరణ కోసం వచ్చే ఐదేళ్లకు ప్రణాళికతో పనిచేయాలి. బయోడైవర్సీటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యల ఏంటని అధికారులను సీఎం చంద్రబాబు వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# వ్యవసాయంలో అన్నం సుబ్బయ్య సేవలు చిరస్మరణీయం.

**-35 సంవత్సరాలు రైతులతో అనుబంధం. -బలిజ సంఘం ప్రముఖుడిగా విశిష్ట సేవలు.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 05:
నంద్యాల కు చెందిన రిటైర్డ్ వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టర్ అన్నం సుబ్బయ్య శనివారం ఉదయం మృతి చెందారు. అన్నం సుబ్బయ్యకు ఇద్దరు కుమారులు. ఒకరు ఏవిఆర్ ప్రసాద్. ఈయన లయన్స్ క్లబ్ సేవా సంస్థల ఆంధ్రప్రదేశ్ సమాఖ్య మాజీ అధ్యక్షుడిగా పనిచేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా రాజకీయాల్లో ప్రముఖ నాయకుడిగా ఉన్నారు. మరొకరు ఏ.లీలా రమేష్ అమెరికాలో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా స్థిరపడ్డారు. ఒక కుమార్తె జి. పద్మజ ఉన్నారు. వ్యవసాయ శాఖలో ఏవోగా, ఏడిఏ గా, డిప్యూటీ డైరెక్టర్ గా అన్నం సుబ్బయ్య విశిష్ట సేవలు అందించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో జిల్లా కేంద్రమైన కర్నూలులో ఏపీ విత్తన ధ్రువీకరణ విభాగంలో అధికారిగా పనిచేశారు. వ్యవసాయ శాఖలో వివిధ హోదాల్లో పని చేసిన అన్నం సుబ్బయ్య నంద్యాల, ఆళ్లగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం లోని వివిధ మండలాల పరిధిలో ఉన్న గ్రామాల్లోని రైతులతో మమేకమై తనకంటూ ఒక ప్రత్యేకమైన అనుబంధాన్ని కొనసాగించి లాభసాటి వ్యవసాయంలో మెలకువలను, సలహాలు



సూచనలను రైతులకు క్షేత్రస్థాయిలో అందించారు. 1966 నుంచి 35 సంవత్సరాలు వ్యవసాయ శాఖలో వివాద రహితుడిగా, అత్యంత సౌమ్యుడిగా, రైతులతో మమేకమై వివిధ హోదాల్లో పనిచేసిన అన్నం సుబ్బయ్య 2000 సంవత్సరంలో పదవీ విరమణ చేయడం జరిగింది. పదవీ విరమణ చేసినప్పటికీ తనతో ఎంతో అనుబంధంగా ఉన్న రైతులతో స్నేహ బంధాన్ని కొనసాగిస్తూ వ్యవసాయంలో చేయూతను అందిస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో నాలుగు రోజుల క్రితం అనారోగ్యం కారణంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారు. వ్యవసాయ శాఖలో వివిధ హోదాల్లో పని చేసి వందలాది మంది రైతుల ఆదరాభిమానాలు,ఆప్యాయతలు పొందిన అన్నం సుబ్బయ్య ఉమ్మడి కర్నూలు జిల్లాలో బలిజ సామాజిక వర్గం అభ్యున్నతికి కూడా విశిష్ట సేవలు అందించారు.నంద్యాల కేంద్రంగా బలిజ సంఘ ప్రముఖుల్లో ఒకరిగా వివిధ కార్యక్రమాలను నిర్వహించడంలో అన్నం సుబ్బయ్య ప్రముఖ పాత్ర పోషించారు. ఉమ్మడి కర్నూలు జిల్లా బలిజ సంఘం ప్రధాన కార్యదర్శిగా కూడా బలిజ సంఘీయుల సంక్షేమానికి కృషి చేశారు. అన్నం సుబ్బయ్య మృతికి పలువురు రాజకీయ ప్రముఖులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, పలు సంస్థల ప్రతినిధులు నివాళులర్పించారు. 35 సంవత్సరాలపాటు విధినిర్వహణలో రైతులతో అనుబంధం, వ్యవసాయ శాఖలో మంచితనం కలిగిన అధికారిగా పేరు సంపాదించుకున్న అన్నం సుబ్బయ్య మృతికి నివాళులర్పిస్తూ తమతో ఆయనకు ఉన్న జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా అక్టోబర్ 05:
మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోతే కలెక్టరేట్ ను దిగ్బంధిస్తాం.కనీస మద్దతు ధర క్వింటా 3300 ప్రకటించాలిఅని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు హెచ్చరిక నంద్యాల జిల్లాలో అత్యధికంగా రైతులు మొక్కజొన్న పంట సాగు చేశారని అయితే అధికార యంత్రాంగం మద్దత్తు ధర ప్రకటించి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలం చెందారని అనేక పోరాటాలు చేస్తున్న స్పందించడం లేదని ఇలాగే నిర్లక్ష్యం చేస్తే ఏడో తేదీన కలెక్టరేట్ దిగ్బంధం చేస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు, జిల్లా నాయకులు ఎం.రమేష్ బాబు హెచ్చరించారు. శనివారం సిపిఐ రైతు సంఘం ఆధ్వర్యంలో జిల్లా మొక్కజొన్న రైతుల పర్యటన జరిగింది.ఈ పర్యటన లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు,ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి సోమన్న,సిపిఐ జిల్లా నాయకులు రమేష్ బాబు, రైతు సంఘం జిల్లా నాయకులు సుబ్బారెడ్డి వెంకటేశ్వర్లు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మొక్కజొన్న పంట చేతికి వచ్చిన రోజులు గడుస్తున్నా ఎంతవరకు మొక్కజొన్న రైతులు గురించి ఆలోచించే అధికారి



కరువయ్యారని జిల్లాలో అధిక వర్షాల వల్ల ఎంతో కష్టపడి పంటలను అమ్ముకోవడానికి రైతుకు హక్కు లేదా అని వారు ప్రశ్నించారు.మొక్కజొన్న పంటకు క్వింటా మద్దతు ధర 3300 రూపాయల ప్రకటించాలని వారి డిమాండ్ చేశారు.ఇప్పటికే గత వారం రోజులు కురుస్తున్న భారీ వర్షాలకు అరబెట్టిన మొక్కజొన్న నీటిపాలైందన్నారు.ఇదే అదునుగా భావించిన దళారీలు కుమ్మక్కై కింటా రెండువేలకు కూడా కొనే పరిస్థితి లేదన్నారు.తడిసిన ధాన్యాన్ని మద్దతు ధర అమలు చేసి కొనుగోలు చేయాలన్నరు. అన్ని గ్రామాల్లో మండల కేంద్రంలో ప్రభుత్వ మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మార్కుఫెడ్ మార్కెట్ ద్వారా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అధికారులు అన్నీ అయిపోయాక నిద్ర లేస్తారని అలా చేస్తే సరిపోదు అన్నారు.తక్షణమే ఏడో తేదీ లోపు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటు ప్రకటించాలని లేనిపక్షంలో కలెక్టరేట్ గేట్లను ముట్టడి చేస్తామని వారు హెచ్చరించారు.

# జీవనజ్యోతి ఇంక్లూసివ్ స్కూల్ ను ప్రారంభించిన ఫిరోజ్.

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 05:
నంద్యాలలో అంధుల కోసం జీవన్ జ్యోతి ఇంక్లూసివ్ స్కూల్ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిధిగా ఎన్ ఎండి ఫిరోజ్ పాల్గొని ప్రారంభించారు ఎన్ ఎండి ఫిరోజ్ నంద్యాల నియోజకవర్గంలోని పోలూరు గ్రామ సమీపంలో లూయిస్ బ్రెయిలి బ్లైండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లాకు చెందిన అంధుల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక పాఠశాలను సందర్శించి బ్రెయిలీ లిపి పితామహుడు లూయిస్ బ్రెయిలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ నంద్యాలలో అంధుల కోసం ప్రత్యేక పాఠశాలను ఏర్పాటు చేయడం ఎంతో మంచి విషయమన్నారు. మన సమాజం అంధుల పై వివక్ష చూపించకుండా



వారికీ తోడుగా నిలబడితే చాలు వారిలో దాగివున్న నైపుణ్యలతో ఎంతో మంది అంధులు సాంకేతిక వ్యాపార వృత్తి క్రీడా రంగాల్లో ఎన్నో విజయాలు సాధించిన ఉదాహరణలు మన ముందు ఉన్నాయన్నారు.అంధులు బ్రెయిలీ లిపిని నేర్చుకొని విద్యాపారంగా ముందుకు వచ్చి ప్రభుత్వం తరుపున ఉన్న వివిధ అవకాశలను ఉపయోగించుకొని ఉన్నత స్థానాలు




అధిరోహించాలని పిలుపునిచ్చారు.అంధుల విద్యాభివృద్ధి కొరకు ఏర్పాటు చేసిన ఈ పాఠశాలకు తమ తరుపున సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్బంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో రామకృష్ణ విద్యాసంస్థల చైర్మన్ రామకృష్ణ రెడ్డి , లూయిస్ బ్రెయిలి బ్లైండ్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు అంధ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలి.

## -ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి

ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 05:
ప్రజలు సైబర్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలనిమహానంది ఎస్ ఐ ఎన్. రామ్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని పెద్దమ్మ అరుగు వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దసరా,దీపావళి పండుగలను దృష్టిలో పెట్టుకొని ఫ్రీ గిఫ్ట్ అంటూ



మోసం చేసే అవకాశం ఉందన్నారు.సైబర్ నేరగాళ్ల చేతిలో పడి నిలువుదోపిడికి గురయ్యే అవకాశం ఉందని, డబ్బులు పోయాక బాధపడడం కంటే అవగాహనతో వ్యవహరించి జాగ్రత్త పాడాలని తెలిపారు.తెలియని మొబైల్ నంబర్స్ నుండి మీ బ్యాంకు అకౌంట్ బ్లాకైందని, మీ పాన్కార్డు నంబర్,ఆధార్ నంబర్ అప్డేట్ చేసుకొనేందుకు ఈ లింక్ క్లిక్ చేయండి అని సందేశాలు వచ్చినప్పుడు జాగ్రతగా ఉండాలన్నారు.సామాజిక మాధ్యమాలలో వచ్చే ఎటువంటి,తెలియని లింకు లను ఎట్టిపరిస్థితులలో క్లిక్ చెయ్యవద్దన్నారు. ఎవరితోనూ మీ వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దన్నారు. ఎస్ఐ వెంట మహానంది పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులను మర్యాదపూర్వకంగా కలిసిన టిడిపి నాయకులు



ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 05:
మహానంది మండలంలో ఎంపీడీవో యండి.మహబూబ్ దౌల,ఈఓఆర్డి పీ.నాగేంద్రుడు,హౌసింగ్ ఏఈ బి.షభివుల్లా నూతనంగా బాధ్యతలు చేపట్టారు. శనివారం అధికారులను టిడిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహానంది మండలం అభివృద్ధికి కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని,మండల అధ్యక్షుడు ఉల్లి మధు,టిడిపి నాయకులు నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి,కాకర్ల శివ, క్రాంతి కుమార్ యాదవ్,దస్తగిరి,వెంకట రాముడు,తదితరులు పాల్గొన్నారు.

# అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గా బాధ్యతలు స్వీకరించిన ఏన్ . యుగంధర్ బాబు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 05:
సాధారణ బదిలీలో భాగంగా నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గా బదిలీ కావడం జరిగింది.ఈ సందర్భంగా నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయం వద్దకు అడిషనల్ ఎస్పీ రాగానే జిల్లా పోలీస్ కార్యాలయం నందు ఏఆర్ సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం నంద్యాల జిల్లా అడిషనల్ ఎస్పీ అడ్మిన్ గా ఏన్ . యుగంధర్ బాబు బాధ్యతలు స్వీకరించడం జరిగింది.




# ఎన్టీఆర్ గృహ నిర్మాణాలపై అవగాహన సదస్సు.

ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 05:
గత టిడిపి ప్రభుత్వంలో మంజూరైన ఎన్టీఆర్ గృహ నిర్మాణాలను రీ వెరిఫికేషన్ చేయాలని హౌసింగ్ ఏఈ షభివుల్లా పేర్కొన్నారు.మహానంది మండల కేంద్రం తిమ్మాపురం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని అధ్యక్షతన ఎన్టీఆర్ గృహ నిర్మాణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.2014-19 సంవత్సరంలో ఎన్టీఆర్ గృహ నిర్మాణం కింద మంజూరైన లబ్ధిదారుల వివరాలను వెరిఫికేషన్ చేయాలన్నారు.గృహ నిర్మాణాలు ఏఏ దశలో ఉన్నాయి.తదితర వివరాలు యాప్ లో నమోదు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో



ఎంపీడీవో మహబూబ్ దౌలా,ఈవోఆర్డి నాగేంద్రుడు,టిడిపి మహానంది మండలాధ్యక్షుడు ఉల్లి మధు,టిడిపి నాయకులు నరాల చంద్రమౌళీశ్వర్ రెడ్డి, క్రాంతి కుమార్ యాదవ్,కాకర్ల శివ,,కిట్టు,హరినాథ్ రెడ్డి,అధికారులు,టిడిపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# నంద్యాల ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఫ్రెషర్స్ డే వేడుకల్లో పాల్గొన్న ఎన్ ఎండి ఫిరోజ్.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ ఆగస్టు 05:**
నంద్యాల పట్టణంలోని పి ఎస్ సి మరియు కేవీఏస్సీ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ నందు నిర్వహించిన ఫ్రెషర్స్ డే వేడుకల్లో ముఖ్య అతిధిగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం ఎండి ఫిరోజ్ పాల్గొనడంతో వారికీ కళాశాల ప్రిన్సిపాల్ శశికళ ,కాలేజీ సిబ్బంది, విద్యార్థులు వారికీ ఘన స్వాగతం పలికారు. ఎన్ ఎండి ఫిరోజ్




మాట్లాడుతూ సీనియర్ జూనియర్ భేదాలు లేకుండా ప్రతి ఒక్కరు ఒకరినొకరు సహకరించుకుంటూ చదువులో ప్రావీణ్యం పొందాలన్నారు. అలాగే రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశాలతో ప్రభుత్వ కాలేజీలో నైపుణ్య శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ప్రముఖ ఎన్ఎంసి కంపెనీల హృదయ మేనేజర్లను నంద్యాలకు తీసుకువచ్చి నిరుద్యోగ యువతి యువకులకు ఉద్యోగాలు ఇప్పిస్తున్నమన్నారు.విద్యార్థులు తమ సమయాన్ని శ్రద్దగా ఉపయోగించుకొని తమ భవిష్యత్తును బంగారు మయంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే విద్యతో పాటు క్రీడాలు ఎన్ఎస్ఎస్ సేవ కార్యక్రమాల్లో పాల్గొనాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళశాల ప్రిన్సిపాల్ శశికళ గారు, కాలేజీ లెక్చరర్లు కాలేజీ సిబ్బంది కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మహానంది క్షేత్రంలో వెలసిన పచ్చ తోరణాలు



ఆంధ్ర ప్రగతి మహానంది అక్టోబర్ 05:మహానంది క్షేత్రంలో శనివారం ఉదయం పచ్చ తోరణాలు ఏర్పాటు చేశారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా క్షేత్రంలోని ఉభయ ఆలయాలతో పాటు అన్ని ఆలయాలు పచ్చ తోరణాలతో అలంకరించాల్సి ఉంది. కానీ రెండు రోజులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందనంగా క్షేత్రంలో సరైన ఏర్పాట్లు లేక భక్తుల నుండి ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నారు. దీనికి సంబంధించి వార్తా కథనం పల్లె వెలుగు పత్రికలో మరియు సోషల్ మీడియాలో వ్యాప్తి చెందడంతో ఆలయ అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టి క్షేత్ర ప్రధాన ఆలయాల ముందు బాగాన మామిడి తోరణాలు అలంకరించి పచ్చదనాన్ని మరియు పండుగ వాతావరణాన్ని ఏర్పాటు చేశారు. కనీసం ఇలాంటి పని అయినా చేసినందుకు భక్తులు ఆలయ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఘనంగా టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గోవిందు నాయుడు పుట్టినరోజు వేడుకలు.





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్ 05:నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు నిర్వహించిన టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గోవిందు నాయుడు పుట్టినరోజు వేడుకలకు ముఖ్యఅతిథిగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పాల్గొన్నారు. అనంతరం టిడిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గోవిందు నాయుడు కేక్ కటింగ్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ లో 30 సంవత్సరాలు పైగా ఉంటూ ప్రజల సమస్యలపై పలు రకాలుగా ఉద్యమాలు చేసి నంద్యాల స్థాయి నుంచి రాష్ట్రస్థాయికి ఎన్నికై , అదేవిధంగా జిల్లా , రాష్ట్ర పిలుపులో భాగంగా అనేక కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేసిన వ్యక్తి గోవింద నాయుడని వారి పుట్టినరోజు సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని తెలియజేశారు అదే విధంగా వారు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు ఫిరోజ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# 9న పుంగనూరులో జగన్ పర్యటన : మాజీ మంత్రి పెద్దిరెడ్డి

పుంగనూరు ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 05::



పుంగనూరులో కిడ్నాప్ కు గురై, ఆ తర్వాత హత్యకు గురైన చిన్నారి అస్పియ కుటుంబ సభ్యులను వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా పెద్దిరెడ్డి మాట్లాడుతూచిన్నారి మృతి కలచివేసిందని చెప్పారు. చిన్నారి దారుణ హత్యకు గురైనా ప్రభుత్వం స్పందించలేదని మండిపడ్డారు. సీసీటీవీ ఫుటేజ్ లేదని, పోస్టుమార్టం రిపోర్ట్ ఇంకా రాలేదని కాలయాపన చేస్తున్నారని విమర్శించారు.మదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్నిప్రమాదం జరిగితే కూటమి ప్రభుత్వం డీజీపీకి హెలికాప్టర్ ఇచ్చి పంపిందని కానీ, చిన్నారి చనిపోతే మాత్రం ఇప్పటి వరకు సీఎం కానీ, మంత్రులు కానీ స్పందించలేదని పెద్దిరెడ్డి దుయ్యబట్టారు. పోలీసులు వెంటనే స్పందించి దోషులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 9వ తేదీన బాధిత కుటుంబాన్ని వైసీపీ అధినేత జగన్ పరామర్శిస్తారని చెప్పారు.

# కొలిక్కి వచ్చిన తిరువూరు పంచాయితీ.. సరిదిద్దుకుంటానన్న కొలికపూడి



కృష్ణా జిల్లా తిరువూరు పంచాయితీ ఎట్టకేలకు కొలిక్కి వచ్చింది. చిట్టేల సర్పంచ్ శ్రీనివాసరావు, ఎమ్మెల్యే కొలికిపూడి శ్రీనివాసరావు మధ్య విభేదాలు తలెత్తాయి.తన భర్త సర్పంచ్ శ్రీనివాసరావుపై ఎమ్మెల్యే కొలికిపూడి అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ భార్య కవిత ఆత్మహత్యాయత్నం చేశారు. దీంతో వివాదం మరింత ముదిరింది. అంతేకాదు నియోజకవర్గంలో పలువురి పట్ల అనుచితంగా వ్యవహరించారని కొలికిపూడిపై ఆరోపణలు వెల్లువెత్తాయి. దీంతో ఎమ్మెల్యే శ్రీనివాసరావుపై టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఫిర్యాదులు అందాయి. అయితే తనపై చేసిన ఆరోపణలను నిరూపించాలంటూ కొలికిపూడి దీక్షకు దిగడం, చంద్రబాబు ఫోన్ చేయడం, ఆ తర్వాత విరమించడం వంటి పరిణాలు జరిగాయి. దీంతో ఈ పంచాయితీ మంగళగిరి టీడీపీ కార్యాలయానికి చేరింది. తాజాగా ఈ పంచాయితీ కొలిక్కి వచ్చింది. ఎన్టీఆర్ భవన్‌లో కొలికిపూడితో ఎంపీ కేశినేని, వర్ల రామయ్య, సత్యనారాయణ రాజు మాట్లాడి తిరువూరు పంచాయితీకి తెర దించారు. ఈ మేరకు ఎమ్మెల్యే కొలికిపూడి మీడియాతో మాట్లాడారు. "నా వల్ల కొందరికి ఇబ్బందులు వస్తాయని ఊహించలేదు. నా వల్ల తలెత్తిన ఇబ్బందులు సరిచేసుకుంటా. నా పనితీరుతో క్యాడర్‌లో సమన్వయ లోపం ఏర్పడింది. ఆదివారం పార్టీ ప్రతినిధుల ఆధ్వర్యంలో తిరువూరులో కార్యకర్తల సమావేశం నిర్వహిస్తా. నా వల్ల తలెత్తిన సమస్యలను సరిదిద్దుకోవాల్సిన బాధ్యత కూడా నాదే" అని ఎమ్మెల్యే కొలికపూడి చెప్పారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరుక్







ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ అక్టోబర్05: నంద్యాల పట్టణంలోని నడిగడ్డ నందు ప్రజా సమస్యల పరిష్కార గ్రీవెన్స్ – ప్రజా వేదిక కార్యక్రమాన్ని మంత్రి ఎన్ఎండి ఫరూక్ ప్రారంభించారు. అనంతరం ప్రజాసమస్యలను నేరుగా విని పరిష్కరించేందుకు ప్రజల మధ్యకు చేరుకొని వినతులను స్వీకరించి సానుకూలంగా స్పందించి త్వరితగతిన వాటి పరిష్కారం కొరకు అధికారులను మంత్రి ఎన్ ఎండి ఫరూక్ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి వస్తే వారి సమస్యలను విని అక్కడికక్కడే పరిష్కరించి వారికీ చక్కటి వివాహ విందు లాంటి భోజన సదుపాయంను రాష్ట్ర మంత్రి ఫరూక్ కల్పించారు.నంద్యాల ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ వారికీ సేవచేసి వారి రుణం తీర్చుకుంటాం. నంద్యాల పట్టణం 3వ వార్డు స్థానిక నడిగడ్డ సర్కిల్ నందు నిర్వహించిన ప్రజా వేదిక ప్రజా సమస్యల పరిష్కార గ్రీవెన్స్ కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి ఎన్ ఎండి ఫరూక్ టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఫిరోజ్ కు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత పాలకులు ప్రజలను గాలికివదిలేసి పట్టించుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారన్నారు.ంద్యాల ప్రజలు తమ సమస్యలను పరిష్కరించుకోవడానికి గత పాలకులను కలిసే పరిస్థితే లేకపోవడంతో దళారులను నమ్మి మోసపోయరన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పరిపాలనలో రాష్ట్రవ్యాప్తంగా ప్రజాప్రతినిధులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారం చేస్తూ సంక్షేమ రాజ్యం నిర్మిస్తూన్నామన్నారు.నంద్యాలలో తానే స్వయంగా ప్రతి నెల నంద్యాల పట్టణంలో నంద్యాల మండలంలో గోస్పాడు మండలంలో ప్రజలను నేరుగా కలిసి గ్రీవెన్స్ ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజా సమస్యలను నేరుగా విని అక్కడికక్కడే పరిష్కరిస్తానని తెలిపారు.ఈ సందర్భంగా వివిధ సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించి వాటిని తానే స్వయంగా నమోదు చేసుకొని వాటిని పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి వస్తే వారి సమస్యలను విని అక్కడికక్కడే పరిష్కరించి వారికీ చక్కటి వివాహ విందు లాంటి భోజన సదుపాయం రాష్ట్ర మంత్రివర్యులు కల్పించడం తో ప్రజలు ఏంతో సంతోషంతో తమ సమస్యలు పరిష్కారం కాబోతున్నయని హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండిఫిరోజ్ , కౌన్సిలర్లు పిచ్చుక నాగార్జున,కండే శ్యాంసుందర్ లాల్, దూదేకుల జైనాబి,టీడీపీ నాయకులు మానియర్ ఖలీల్, ఇక్బాల్, అక్బర్ బాష, షేక్ అలీ,గౌరీ,ఖాదర్ భాష,ప్రభుత్వ మున్సిపల్ అధికారులు, సచివాలయ సిబ్బంది,వార్డు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా నిలిచిన వారికి కృతజ్ఞతలు




## : మంత్రి నారాయణ

అమరావతి: ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 05:: విజయవాడలోని వరద బాధితులకి అండగా నిలిచిన ప్రతీ ఒక్కరికి పేరు పేరు కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ తెలిపారు. నెల్లూరు కార్పొరేషన్ కార్యాలయంలో%ా% ఆయన అధికారులతో సమీక్షించారు. వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సిటీ అభివృద్ధి తదితర విషయాలపై అధికారులకి ఆయన దిశా నిర్దేశం చేశారు.ముఖ్యంగా ఎప్పటి పని అప్పుడే అయిపోవాలని%ా% పెండింగ్ ఉంటే ఊరుకోనని తనదైన శైలిలో వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. ఈ క్రమంలో పలువురు మంత్రికి వినతి పత్రాలు అందచేశారు. వాటిని క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకి న్యాయం చేయాలని స్పాట్‌లోనే అధికారుల్ని ఆదేశించారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

బుడమేరు తెగిపోయి%ా% సుమారు ఏడు లక్షల మంది 11 రోజులు నానా అవస్థలు పడిన విషయం తెలిసిందేనన్నారు. 11 రోజుకి 33 డివిజన్లకు గాను%ా% 29 డివిజన్ల క్లియర్ చేయడం జరిగిందన్నారు. అలాగే మరో నాలుగు డివిజన్లు క్లియర్ కావడానికి 19 రోజులు టైం పట్టిందన్నారు. ఆ 11 రోజులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడే స్వయంగా కలెక్టరేట్‌లో ఉండి%ా% ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, సీనియర్ ఐఏఎస్ అధికారుల్ని, అధికారులందరిని ఫీల్డ్ కి పంపించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారన్నారు. ఈ రోజు రాష్ట్రానికి దాదాపు రూ. 450 కోట్లకుపై ఫండ్స్ వచ్చాయని తెలిపారు. ఎందుకంటే ఆ పరిస్థితిని అందరూ కళ్లారా చూశారు కాబట్టే ముందుకు వచ్చారన్నారు.

ముఖ్యమంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు, అధికారులు కూడా స్వయంగా ఇళ్లలోకి తిరిగారన్నారు. అదే విధంగా నెల్లూరు నుంచి చాలా మంది వరద బాధితుల కోసం కూరగాయలు, దుప్పట్లు, ఫండ్స్ ఇలా అనేక రకాలుగా అండగా నిలిచారన్నారు. అలాగే మా నారాయణ ఆర్గనైజేషన్స్ నుంచి రూ. 2.5 కోట్లు మా పిల్లలు ఇవ్వడం జరిగిందన్నారు.నెల్లూరులో రాఘవయ్య రూ. 1 లక్ష ఇచ్చారని, అందుకు ముఖ్యమంత్రి నుంచి వరద బాధితుల కోసం అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలియజేశారన్నారు. వరద బాధితులకి అండగా నిలిచిన ప్రతీ ఒక్కరూ పేరు పేరున ధన్యవాదాలు తెలియజేస్తున్నానని చెప్పారు. దీని వల్ల ఎన్నో కుటుంబాలకు అండగా నిలిచిన వారు అయ్యారన్నారు.

# ఉచిత ఇసుకపై అసత్య ప్రచారం.. కఠిన చర్యలకు సీఎం చంద్రబాబు ఆదేశం



అమరావతి: ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 05::
ఉచిత ఇసుకపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న అసత్య ప్రచారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కఠిన చర్యలకు వెనుకాడవద్దని గనుల శాఖ ముఖ్యకార్యదర్శి ముఖేశ్ కుమార్ మీనాకు ఆదేశాలు జారీ చేశారు.ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీసేలా జరుగుతున్న ప్రచారంపై సీఎం ఆందోళన వ్యక్తం చేశారు.

ప్రజలను తప్పుదారి పట్టించేలా సాగుతున్న సామాజిక మాధ్యమ ప్రచారానికి అడ్డుకట్ట వేయాలని మీనాను ఆదేశించారు. ఉద్దేశ పూర్వకంగా ఉచిత ఇసుకపై ప్రజల్లో అనుమానాలు రేకెత్తేలా దుష్ప్రచారం చేస్తున్నారని సీఎం ధ్వజమెత్తారు. కలెక్టర్లు, ఎస్పీలకు తగిన ఆదేశాలు జారీ చేసి, ఈ తరహా వ్యవహారాల పట్ల కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. ప్రభుత్వం నిజాయితీగా అమలు చేస్తున్న ఇసుక విధానంపై జిల్లా స్థాయిలో నిజానిజాలు వెలికితీసి, బాధ్యులు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని గనులశాఖ ముఖ్యకార్యదర్శికి సీఎం స్పష్టమైన ఆదేశాలిచ్చారు.

# ఇంద్రకీలాద్రిపై వైభవంగా శరన్నవరాత్రి

### అమ్మవారి దర్శనం కోసం భారీగా తరలి వస్తున్న భక్తులు

### టైమ్‌స్లాట్‌లోనే విఐపిలకు దర్శన సౌకర్యం: కలెక్టర్

విజయవాడ, ఆంధ్ర ప్రగతి అక్టోబర్ 05::
ఇంద్రకీలాద్రిపై వైభవంగా శరన్నవరాత్రి ఉత్సావాలు సాగుతున్నాయి. అమ్మవారి దర్శనం కోసం భారీగా తరలి వస్తున్నారు. భక్తులుబెజవాడ కనకదుర్గ ఆలయంలో గత రెండు రోజుల్లో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకుని మార్పులు చేస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ జి.సృజన తెలిపారు. సామాన్య భక్తులకు ఇబ్బంది కలగకూడదనేదే మా ఉద్ధేశం.. వీఐపీ భక్తులు టైమ్ స్లాట్ ప్రకారం దర్శనానికి రావాలని కోరుతున్నాం.. ఉత్సవ కమిటీ సభ్యులకు కూడా ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు చేశాం.. ఆదివారం నుంచి రద్దీ మరింతగా పెరిగే అవకాశం ఉందన్నారు. అందుకు తగినట్లుగా ఏర్పాట్లు చేశామని కలెక్టర్ వెల్లడించారు. ఇక, సామాన్య భక్తులకు మంచి దర్శనం కల్పించాలనేదే మా లక్ష్యం అని పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు తెలిపారు. వీఐపీలకు కొంత అసౌకర్యం కలిగినా అర్ధం చేసుకోవాలి.. వీఐపీలు టైమ్ స్లాట్ ప్రకారమే వస్తే మంచి దర్శనం జరుగుతుంది.. 500 రూపాయల దర్శనం ఆలస్యమవుతోంది.. 300 రూపాయల క్యూలైన్ దర్శనం త్వరితగతిన జరుగుతోంది.. క్యూలైన్లలో పద్ధతి పాటించకుండా ప్రవేశించే భక్తులను నియంత్రిస్తున్నాం అని ఆయన చెప్పారు. పోలీస్ యూనిఫామ్ లో ఎవరు దర్శనానికి వెళ్లినా ఊరుకునేది లేదని హెచ్చరించాం.. వీఐపీ దర్శనాలకు యాప్ అందుబాటులోకి తెచ్చాం.. ట్రాఫిక్ విషయంలోనూ అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం.. అసం÷-ర యాప్ ద్వారా ట్రాఫిక్ ను నియంత్రిస్తున్నాం.. సైబర్ క్రైమ్ పై అవేర్ నెస్ కార్యక్రమం చేపట్టాం.. నిన్నటికి లక్ష మందిని యాప్ లో సైబర్ అవేర్ నెస్ కల్పిస్తున్నాం.. మూలానక్షత్రం రోజున మరింత పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తున్నాం.. చిన్న చిన్న సమస్యలు మా దృష్టికి వచ్చాయి.. వాటిని పరిష్కరిస్తున్నామని సీపీ రాజశేఖర్ బాబు అన్నారు. కాగా, తొలిరోజు అమ్మవారిని 49 వేల మంది దర్శించుకున్నారు అని కనకదుర్గ ఆలయ ఈవో కేఎస్ రామారావు తెలిపారు. రెండవ రోజు అమ్మవారిని 65 వేల మంది దర్శించుకున్నారు.. ఈ రోజు మధ్యాహ్నం 1 గంట వరకూ 36 వేల మంది దర్శించుకున్నారని పేర్కొన్నారు. మూలానక్షత్రం రోజు భారీగా భక్తులు తరలి వస్తారు.. రెండు రోజుల్లో 28 వేల మంది అన్నదానంలో అన్నప్రసాదం స్వీకరించారు.. 3,952 మంది కేశఖండనశాలలో తలనీలాలు సమర్పించారు.. లక్షా 39 వేల 906 లడ్డూలు కొనుగోలు చేశారు.. లక్షన్నరకు పైగా లడ్డూలు రెడీగా ఉన్నాయి.. 6 లడ్డూలు కలిపి ఒక ప్యాకింగ్ రూపంలో అందిస్తున్నాం.. లడ్డూ ప్రసాదం కొరత లేకుండా చూస్తున్నామని ఈవో రామారావు వెల్లడించారు.